మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

జగదేవపూర్ సెప్టెంబర్30: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లెలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజుగౌడ్ తండ్రి భిక్షపతిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వట్టిపల్లె గ్రామానికి చెందిన తలారి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస మండల

వట్టిపల్లిలో మృతురాలికి నివాళులర్పిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత, నాయకులు బుద్దనాగరాజు, కనకయ్య, యశ్వంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాలకిషన్, విజయ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

హుస్నాబాద్ కోర్టు ఆవరణను శుభ్రం చేస్తున్న జడ్జిలు, మున్సిపల్ కమిషనర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు

హుస్నాబాద్, సెప్టెంబర్ 30: హుస్నాబాద్‌లోని మున్సిఫ్‌కోర్టు ఆవరణలో స్థానిక మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలోని చెత్తా చెదారం, కలుపుమొక్కలను జడ్జిలు శివరంజని, కృష్ణతేజ్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కోర్టు అధికారులు, న్యాయవాదులు తొలిగించారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవపై ప్రతిజ్ఞ చేశారు. కోర్టు ఆవరణలో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా జడ్జి శివరంజని మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, కార్యదర్శి జూమ్ లాల్, ఏజీపీ సదానందం, న్యాయవాదులు ప్రవీణ్, శ్రీనివాస్, శివశంకర్, రవీందర్, అజయ్, అరుణ్, సురేశ్, స్వేచ్ఛ, రాజ్యలక్ష్మి, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

7న బహుజన బతుకమ్మ

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 30: హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 7వతేదీన బహుజన బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ మేకల వీరన్నయాదవ్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తెలిపారు. బహుజన బతుకమ్మ పండుగ వాల్‌పోస్టర్లు, కరపత్రాలను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనులను ఏకం చేసి బతుకమ్మ పండుగ విశిష్టతను మరింత చాటిచెప్పేందుకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమం, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకురాలు విమలక్క తదితరులు హాజరుపుతున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, సింగిల్ విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, కవ్వ లక్ష్మారెడ్డి, గడిపె మల్లేశ్, పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో బతుకమ్మ సంబురాలు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్30: మద్దూరు మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సంఘటితమైతేనే మేలు

తొగుట, సెప్టెంబర్ 30: రైతులు సంఘటితమైతేనే మేలు జరుగుతుందని తొగుట రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. వెంకట్‌రావుపేటలో సోమవారం నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల మహాసభలో ఆయన మాట్లాడారు. తక్కువ ధరకు ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఏకలవ్య ప్రతిభ పరమేశ్‌ను సన్మానించారు. డైరెక్టర్లు బాలేశ్, గోవర్ధన్‌రెడ్డి, సుతారి రాములు, బాల్‌రెడ్డి, ప్రదీప్, గణేశ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు బండారు స్వామిగౌడ్, పిట్ల వెంకటయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గజ్వేల్, సెప్టెంబర్ 30: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్‌జేడీ డీఎస్‌ఆర్ రాజేంద్రసింగ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రతి విద్యార్థి సన్నద్ధం కావాలని, అందుకు తగిన విధంగా గ్రంథాలయంలో పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఆదేశాల మేరకు కళాశాలకు వచ్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ కమలా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, మహాలక్ష్మి, వీరయ్య పాల్గొన్నారు.

పౌరుల హక్కులను గౌరవించాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్30: ప్రతి ఒక్కరూ పౌరుల హక్కులను గౌరవించాలని మద్దూరు ఏఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని ధర్మారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేశ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

జగదేవపూర్ సెప్టెంబర్ 30: పీఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షుడిగా జగదేవపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వంటేరు శ్రీనివాస్‌రెడ్డి నియామకమైనట్లు పీఆర్టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రాంరెడ్డి, బొద్దునాయక్ తెలిపారు. పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం పీఆర్టీయూ మండల సంఘం కార్యవర్గసభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మకు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులందరికీ రూ.2లక్షల పంట రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం ధూళిమిట్ట మండలం బెక్కల్‌లో సీపీఎం గ్రామ ఆరో మహాసభ నిర్వహించారు. తిగుళ్ల కనకయ్య, నాయకులు శశిధర్, యాదగిరి, రవికుమార్, పోతిరెడ్డి రాజు, ఆముదాల రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, సెప్టెంబర్ 30 : తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలు నింపిన తర్వాతే గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లాలని సీపీఎం మండల కార్యదర్శి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తపాస్‌పల్లిలో సీపీఎం ఐదోశాఖ మహాసభ నర్సింహులు అధ్యక్షతన జరిగింది. రవీందర్, కనకయ్య, నరేశ్, స్వామి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్ రాజమౌళి, కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, సెప్టెంబర్ 30: మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ ఎన్నీ. రాజమౌళి అన్నారు. సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశంలో మూడు అంశాలపై చర్చించగా వాటిని సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఏఈ శ్రీధర్‌రెడ్డి డీఈగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన్ను పాలకమండలి సభ్యులు సన్మానించారు. కమిషనర్ నర్సయ్య, వైస్ చైర్మన్ జకియొద్దిన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

దుబ్బాకలో న్యాయవాదుల నిరసన

దుబ్బాక,సెప్టెంబర్ 30: న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రొటెక్షన్ యాక్ట్ అమలు పర్చడం, 41-ఎ సీఆర్‌పీసీని రద్దు చేయాలని దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక కోర్టు వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదులు నాగరాజు, అశోక్, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణప్రభు, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట కమాన్: బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 30 : సిద్దిపేట పట్టణంలో పలువురిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సోమవారం పరామర్శించారు. సోషల్ మీడియా కార్యకర్త చరణ్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదం జరగగా విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుండరీకం ఇటీవల చికిత్స చేయించుకోగా ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. నల్ల ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను, విద్యార్థి విభాగం నాయకుడు భాను తల్లి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మహిళా సీనియర్ నాయకులు జెల్ల పద్మ కొడుకు ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సిద్దిపేట: ఎల్‌వోసీలు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎల్‌వోసీలు అందజేత

సిద్దిపేట,సెప్టెంబర్ 30: సిద్దిపేట నియోజకవర్గంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నిమ్స్‌లో చికిత్స నిమిత్తం రూ.5లక్షల ఎల్‌వోసీలు మంజూరు చేయించి నట్లు ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. గట్ల మల్యాల అరుణకు రూ.2లక్షలు, రాంపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ రహీమ్‌కు రూ.2లక్షలు, చింతమడక గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.లక్ష ఎల్‌వోసీలు అందజేశారు.

నూతన కార్యవర్గానికి అభినందన

నూతనంగా ఎన్నికైన ఐఎంఏ కార్యవర్గాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. ఇటీవల నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా ఎమ్మెల్యేను సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నూతన అధ్యక్షుడు డా.చందర్, ఉపాధ్యక్షులు భాస్కర్, డా.గణేశ్, డా.బాబు, డా.ప్రశాంత్ కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట వైద్యులు వృత్తితో పాటు సామాజిక సేవ చేయడంలో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారని ఆయన పేర్కొన్నారు.

పండుగలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 30 : సిద్దిపేట పట్టణంలో బతుకమ్మ, దసరా, నవరాత్రులకు చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏడు అంశాలకు ఆరు అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపింది. సిద్దిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కౌన్సిలర్లు ఆమె దృష్టికి తీసుకురాగా వెంటనే ఆస్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న స్థలాలకు పర్మిషన్లు ఇవ్వరాదన్నారు. సిద్దిపేట లాల్‌కమాన్ వద్ద ట్రాఫిక్ సమస్య పెరిగిందని, లాల్‌కమాన్‌ను మరింత సుందరీకరణ చేయాలని కౌన్సిలర్ బ్రహ్మం మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కోరగా హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్రీత్‌కుమార్, వైస్ చైర్మన్ కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో హుండీల లెక్కింపు

చేర్యాల, సెప్టెంబర్ 30 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో హుండీలను సోమవారం లెక్కింపులు జరిపారు.76 రోజుల్లో స్వామి వారి హుండీ ఆదాయం రూ.63,66,933 లభించింది. జూలైలో నిర్వహించిన లెక్కింపులో ఆదాయం రూ.1,05,25,903 స్వామి వారి ఆలయానికి సమకూరింది. ఆలయ హుండీలను మహామండపంలో ఆలయ ఈవో ఎ.బాలాజీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఏసీ చంద్రశేఖర్ పర్యవేక్షణలో లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 24 హుండీలకు ఆలయ అర్చకులు,ఉద్యోగులు,తాత్కాలిక సిబ్బంది, హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రాలకు చెందిన సేవా సమితి సభ్యులు లెక్కింపులు జరిపారు. తాజా లెక్కింపులో రూ.63,66,933 నగదు, 51 గ్రాముల మిశ్రమ బంగారం, 5కిలోల 50 గ్రాముల మిశ్రమ వెండి, 6క్వింటాళ్ల బియ్యం, ఇతర దేశాలకు చెందిన 25నోట్ల కరెన్సీ లభించింది. ఆలయ ఏఈవో శ్రీనివాస్,ప్రధానార్చకుడు మల్లికార్జున్, అర్చకులు,ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, తాత్కాలిక సిబ్బంది పాల్గొన్నారు.

అక్కన్నపేట: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి రాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 30: ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. మనుచౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సీపీ డా.అనురాధ, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశ నిర్వహించారు. జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా తగు భద్రత చర్యలు తీసుకోవాలని

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ మను చౌదరి

అధికారులకు సూచించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనల మేరకే రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించి వైన్‌షాపులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. సిద్దిపేట సబ్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలు, హక్కులు, న్యాయ సహాయంపై చర్చించారు. అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్, డీఎఫ్‌వో శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌మూర్తి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీశ్, ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే, వైద్యారోగ్య, జైళ్లు, రెవెన్యూ, ఆర్టీసీ, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా 'వొడితెల' పుట్టినరోజు వేడుకలు

హుస్నాబాద్,హుస్నాబాద్‌రూరల్, అక్కన్నపేట, సెప్టెంబర్ 30: హుస్నాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కేక్ కట్‌చేశారు. హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఇండిస్ట్రియల్ పార్కు స్థలం పరిశీలన

అక్కన్నపేట, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని 387 సర్వేనంబర్‌లోని 83 ఎకరాల్లో ఏర్పాటు చేసే టీఎస్ ఐఐసీ (తెలంగాణ స్టేట్ ఇండిస్ట్రియల్ పార్కు) ప్రతిపాదన స్థలాన్ని సోమవారం హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనంతరెడ్డి మాట్లాడారు. 387 సర్వేనంబర్‌లో సుమారు 600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇందు లో కొంత భూమిని పేదలకు పంపిణీ చేశారన్నారు. రవాణాశాఖ, బీసీ వెల్ఫేర్‌శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో టీఎస్ఐఐసీ కారిడర్ ఏర్పాటుకు అవసర మయ్యే భూమిని పరిశీలించామని ఆర్డీవో రామ్మూర్తి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ యాదగిరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

మలక్‌పేట, సెప్టెంబర్ 30: చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87లో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేక తీపి జ్ఞాపకాలకు వేదికైంది. 37 ఏండ్ల తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడ్డ బాల్య మిత్రులంతా పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయా యి. ఒకరి నొకరు ఆత్మీయ ఆలింగనాలు చేసుకుంటూ వారి యోగక్షేమాలు తెలుసుకు న్నారు. బాల్యం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు, పాటలతో ఆనందంగా గడిపి అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేద్దామంటూ తీర్మాణాలు చేసుకున్నారు. సమ్మేళనంలో 50 మంది పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు

గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 30 : గుండెను జాగ్రత్తగా కాపాడుకొని గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డా.దేవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మిట్టపల్లిలోని సురభి మల్టీ స్పెషాలిటీ దవాఖానల్‌లో సోమవారం ప్రపంచ హార్ట్ దినోత్సవం సందర్భంగా గుండె వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ రఫీ, ప్రిన్సిపాల్ రమణకుమార్, సూపరింటెండెంట్ శివరామచారి, పీఆర్‌వో పరశురాములు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చేర్యాల, సెప్టెంబర్ 30 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మేరుగు కృష్ణగౌడ్ కోరారు.సోమవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగాఆదుకొని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. సహకార సంఘం అభివృద్ధికి ప్రతి రైతు తోడ్పాటు అందించాలని, సొసైటీ ద్వారా రుణాలు, ఎరువులు రైతులకు అందిస్తామన్నారు. బ్యాంకు పరిధిలో 740 మంది రైతులకు పంటరుణమాఫీ జరిగిందన్నారు. సమావేశంలో డీసీసీ బ్యాంకు మేనేజర్ సంపత్‌కుమార్, సూపర్‌వైజర్ మహేశ్, వైస్ చైర్మన్ వెలుగుల శ్రీనివాస్, డైరెక్టర్లు కొమ్ము రవి, బత్తిని నర్సింహులు, బొడిగం జ్యోతి, బైకని కమలాకర్, పర్వాటకం మాధవరెడ్డి, దేవరాయ నర్సింహులు, కొమ్ముల బాల్‌నర్సయ్య, మల్లిగారి వసంత, తాళ్లపల్లి నర్సయ్య, ఉడుముల బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ మేరుగు కృష్ణగౌడ్

ఆహ్వాన పత్రిక అందజేత

వర్గల్ ,సెప్టెంబర్30: వర్గల్ విద్యాసరస్వతీమాత ఆలయంలో ఈనెల 3వ తేదీ నుంచి జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు సోమవారం గురుమదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

కొనసాగుతున్న ఆందోళన

వర్గల్, సెప్టెంబర్ 30: వర్గల్ టీజీఐసీఈటీలో భాగంగా భూములు కోల్పోయిన బాధితుల ఆందోళన సోమవారం కూడా కొనసాగింది. ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకు చేరుకున్న వర్గల్ తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతి పత్రం అందజేశారు.

చట్టాలపై అవగాహన

గజ్వేల్, సెప్టెంబర్ 30: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం సీఐ సైదా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు అధికంగా పెరుగుతున్నాయని వాటి గురించి తెలుసుకొని తల్లిదండ్రులకు తెలుపాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే నేడు ప్రతిశాఖలో కీలకమైన ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయనిర్ణేతగా చంటి

గజ్వేల్, సెప్టెంబర్ 30: యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విపంచిలో మంగళవారం నుంచి నిర్వహించే యువజన ఉత్సవాల పోటీలకు న్యాయనిర్ణేతగా గజ్వేల్ పట్టణానికి చెందిన చంటిని నియమించారు.

చందుకు డాక్టరేట్

చేర్యాల, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన గదరాజు చందు డాక్టరేట్ అందుకున్నాడు. కేసీఆర్ నాయకత్వంలో విద్యార్థి సంఘం నాయకుడిగా రాణించారు. 'దొమ్మర కులస్తుల సాంస్కృతిక-సాహిత్య పరిశీలన' అనే అంశంపై కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు గోనానాయక్ మార్గదర్శకత్వం, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పరిశోధన పూర్తి చేశారు.సోమవారం ఓయాలో జరిగిన కార్యక్రమంలో అధికారులు చందు పరిశోధన గ్రంథాన్ని పరిశీలించి డాక్టరేట్ ప్రకటించారు.

9వ వర్ధంతి

తేది: 01.10.2024

అమ్మ ఒడిలో